

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
# వార్త

## మంత్రికి స్వాగతం పలికిన
### బీద రవిచంద్ర, జ్యోతి దంపతులు



**నెల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి - కమల లక్ష్మీ ్మ దంపతులను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర !! జ్యోతి దంపతులు, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు తో కలిసి నెల్లూరు నగరం,మాగుంట లే-అవుట్ లోని వారి నివాసం నందు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, శాలువా తో సన్మానించడం జరిగింది. తదనంతరం బీద నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో మంత్రి కొలుసు పార్థసారథి హాజరై పలు అంశాలపై నేతలతో చర్చించారు. పై ఆత్మయ భేటీ లో ఏపీ ఇన్ లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్ డా.జెడ్ శివ ప్రసాద్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సాధికారిక కన్వీనర్ పి.ఎల్.రావు, దేవరాల సుబ్రహ్మణ్యం, మేకల సురేంద్ర, కుంకాల నాగేంద్ర, పెన్నా డెల్టా వైస్ ఛైర్మన్ బీద గిరిధర్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## షిర్డీ సాయిబాబాను దర్శించుకున్నా వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు షిర్డీ సాయిబాబాను దర్శించుకున్నారు. శుక్రవారం మహారాష్ట్రలోని షిర్డీ వెళ్లినవారు ఈ సందర్భంగా సాయినాధుడిని దర్శించుకున్నారు. స్వామివారి ఆశీసులు అందుకున్నారు. సాయినాధుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## డ్రైను కాలువలను పునరుద్ధరించాలని కమిషనర్ ఆదేశించారు



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 31, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక ట్రంకు రోడ్డులో శుక్రవారం పర్యటించారు. లక్కీ షాపింగ్ మాల్ ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపు నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో ఆ ప్రాంతంలో డ్రైను కాలువలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కమిషనర్ ఆదేశించారు. డ్రైను కాలువల నిర్మాణం పనులను పర్యవేక్షించిన కమిషనర్, స్థానిక షాపుల నిర్వాహకులతో మాట్లాడారు. డ్రైను కాలువలను ఆక్రమించవద్దని, డ్రైను కాలువలపై ఎలాంటి నిర్మాణాలు జరపరాదని వారిని హెచ్చరించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని నేషనల్ సర్వీస్ స్కీమ్ ర్యాలీ




**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 31,ప్రభాతవార్త :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని విక్రమ సింహపురి యూనివర్సిటీ ఆధ్వర్యంలో స్థానిక వి.ఆర్ కళాశాల మైదానంలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సర్దార్ 150 కార్యక్రమంలో భాగంగా "వాక్ ఫర్ యూనిటీ అండ్ వాక్ ఫర్ భారత్" కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో వల్లభాయ్ పటేల్ ఆదర్శాన్ని పౌరులందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అభిప్రాయపడ్డారు.

## నిరుపేదలు లేని రాష్ట్రాన్ని నిర్మించడమే చంద్రన్న లక్ష్యం



**కావలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** నిరుపేదలు లేని రాష్ట్రాన్ని నిర్మించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యం అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణా రెడ్డి తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి ప్రొహిబిషన్ మరి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సుంకర శ్రీనివాసులు ఆధ్వర్యంలో కావలి పట్టణం మరియు బోగోలు మండలం కండ్రిక గ్రామానికి సంబంధించిన దారిద్య రేఖకు దిగువున్న 8 నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి జీవితాలు మెరుగుపరిచేందుకు వారికి శుక్రవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేతుల మీదుగా తోపుడు బండ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు దారిద్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు ఏ అవసరం వచ్చిన అండగా ఉంటామని తెలియజేశారు.కావలి నియోజకవర్గం లో దాతలు ముందుకు వచ్చి పేదలను దత్తత తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి పరిచాలని ఎమ్మెల్యే కోరారు. ఇలాంటి మంచి పి4 పథకం ద్వారా బంగారు కుటుంబాలను ప్రభుత్వం, ప్రయివేట్, ప్రజలు ఆర్థికంగా వెనుకబడిన వారిని దత్తతు తీసుకొని వారికీ విద్య, ఆరోగ్యం, ఆర్థిక,జీవన ఉపాధికి సహకారం అందించేలా తీసుకురావడం మంచి పరిణామం అన్నారు. దాతలు ముందుకు వచ్చి సహకారం అందిస్తే రాష్టంలో పేదవాడు ఉండరని తెలిపారు. 8 మందికి జీవన ఉపాధి కల్పించిన ఎక్సైజ్ సీఐ సుంకర శ్రీనివాసులు, ఎస్సైలు ప్రసన్న కుమార్, భాష వలి వారి సిబందిని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, బోగోలు మండలం టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరావు, పి ఫోర్ సభ్యులు సత్యానంద్ వారి బృందం పాల్గొన్నారు.

## నేడు ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 31, ప్రభాతవార్త** నెల్లూరు ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం ప్రతి నెల లాగే నవంబరు 1 వ తేదీ ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుంది అని, డీ ఆర్‌డీఏ పీడీ నాగరాజకుమారి ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 304749 పింఛను దారులకు రూ. 133,12,04,500లను, ప్రతి పింఛనుదారుని ఇంటి వద్దనే పింఛను పంపిణి చేయబడునని ఇందుకు గాను 13510 క్లస్టర్‌లలో 6445 మంది సిబ్బందిని సచివాలయ వారీగా విధులు నిర్వహించే విధంగా, అన్నీ ఏర్పాటులు చేయడమైనదని ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజ కుమారి తెలిపారు.

## తుఫాను ప్రభావితులకు నిత్యావసర వస్తువుల పంపిణీని



**ఇందుకూరుపేట, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం, కొమారిక గ్రామంలో 'మంథా' తుఫాను ప్రభావితులకు నిత్యావసర వస్తువుల పంపిణీని పరిశీలించిన జిల్లా సంయుక్త కలెక్టర్ వెంకటేశ్వర్లు..

# కోర్టు కేసుల మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

### -డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్
### -కమిషనర్ వై.ఓ.నందన్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్నులు, తాగునీటి కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, ట్రేడ్ లైసెన్సు పన్నుల ఎగవేతదారులు, అనధికార నిర్మాణాలు లేదా అనుమతులను అతిక్రమించి చేపట్టిన నిర్మాణ యజమానులుపై క్రిమినల్ చర్యలకు న్యాయస్థానాల ద్వారా దాఖలు చేసిన కేసులను మాఫీ చేసుకునేందుకు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో అన్ని విభాగాల ఉన్నతాధికారులతో లోక్ అదాలత్ నిర్వహణ అంశంపై శుక్రవారం సమీక్షించిన అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ మాట్లాడారు. నగరపాలక సంస్థకు చెల్లించవలసిన పన్ను బకాయిదారులకు సంబంధిత విభాగాల నుంచి నోటీసులను జారీ చేసి, వారంతా నెల్లూరు జిల్లా ప్రధాన న్యాయస్థానంలో రాబోవు డిసెంబర్ 13వ తేదీన శనివారం నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కు హాజరయ్యేలా అన్ని చర్యలు తీసుకునేలా అధికారులకు దిశానిర్దేశం చేసామని తెలిపారు.

**బకాయిలు చెల్లించిన వారిపై కేసులు మాఫీ**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించనున్న లోక్ అదాలత్ ద్వారా బకాయిల మొత్తాలను అపరాధ రుసుముతో సహా చెల్లించి వారిపై నమోదయున్న కేసులను మాఫీ చేయించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయస్థానం ప్రాంగణంలో ఆరోజు ఏర్పాటు చేసే ఎన్.ఎమ్.సి పన్నుల వసూలు కేంద్రంలో చెల్లింపులు జరపవచ్చని, బకాయిలను అపరాధ రుసుముతో సహా చెల్లించని వారిపై మూడు సంవత్సరముల వరకు కారాగార శిక్ష విధించేందుకు చట్టం అనుమతిస్తుందని కమిషనర్ తెలియజేశారు. గౌరవ సుప్రీం కోర్టు వారి ఆదేశాల మేరకు ప్రతి 3 నెలలకు నేషనల్ లోక్ అదాలత్ ను నిర్వహిస్తారని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం జిల్లా ప్రధాన న్యాయస్థానంలో లోక్ అదాలత్ ను నిర్వహిస్తారని కమిషనర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ పథకాన్ని మరో మూడు నెలల పాటు పొడిగించిందని, తేదీ 23-01-2026 వరకు అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని అన్ని అనధికార లేఔట్ల యజమానులు, ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

**అనధికార లేఔట్లకు విద్యుత్ సౌకర్యం లేదు**

అనధికార లేఔట్లకు విద్యుత్ సౌకర్యం తొలగించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసి ఉందని, నగరపాలక సంస్థ నుంచి నిర్మాణ అనుమతులు మంజూరు కాక యాజమాన్యపు హక్కును సైతం శాశ్వతంగా పొందలేరని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, సిటీ ప్లానర్ హిమబిందు, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, ఇంజనీరింగ్ విభాగం అధికారులు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వీపీఆర్ నేత్ర.. ప్రజాసేవలో సరికొత్త వెలుగు

- వీపీఆర్ సంకల్పంతో మరో వినూత్న కార్యక్రమం
- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 3న వీపీఆర్ నేత్ర ప్రారంభం
- వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో లాంఛనంగా ప్రారంభించనున్న ఎంపీ వేమిరెడ్డి
- వీపీఆర్ నేత్ర ద్వారా ప్రతి గ్రామంలో ఉచిత కంటి వైద్య పీక్షలు, కళ్ళజోళ్ల అందజేత
- ప్రజా సేవే పరమావధిగా వీపీఆర్ పయనం





**నెల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త** వీపీఆర్ అమృత ధారతో వందలాది గ్రామాల దాహార్తి తీర్చి అపర భగీరధుడు, ట్రై సైకిళ్లు అందించి దివ్యాంగుల ఆత్మస్థైర్యం అయ్యారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో జిల్లా వాసుల మదిలో చిరస్థాయిగా నిలిచిన మన సింహపురి ముద్దుబిడ్డ, విద్యా దాత, పేదల ఆశాజ్యోతి, అన్నార్తుల దీనబంధు అయిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మరో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సంసిద్దులయ్యారు. జిల్లాలో కంటి సమస్యలతో బాధపడే వారికి శ్రీరామరక్షగా నిలిచేందుకు వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ నేత్ర అనే బృహత్తర యజ్ఞానికి పూనుకొన్నారు. నవంబర్ 3వ తేదీన ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురం గ్రామం నుంచి లాంఛనంగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఉదయగిరి నుంచే ప్రారంభం:**

ప్రజల సంక్షేమాభివృద్ధి కోసం వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజా కార్యక్రమాలు నిర్వహించిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు ప్రజల కంటి వైద్యానికి సంబంధించి పరీక్షలు నిర్వహించేందుకు వీపీఆర్ నేత్ర అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని తనకు ఎంతో ఇష్టమైన ఉదయగిరి ప్రాంతం నుంచే ప్రారంభించనున్నారు. ఉదయగిరి ప్రజలంటే తనకు ఎంతో మక్కువో ఇప్పటికే అనేక సందర్భాల్లో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించిన విషయం విధితమే. ఫౌండేషన్ తరుపున వీపీఆర్ అమృత ధారను కూడా ఉదయగిరి నుంచే ప్రారంభించారు. దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేతను కూడా ఇక్కడి నుంచే ఆరంభించారు. అదే విధంగా నేడు వీపీఆర్ నేత్రను కూడా ఈ నియోజకవర్గం నుంచే ప్రారంభిస్తుండడం విశేషం.

ప్రజలకు వీపీఆర్ ఫౌండేషన్ భరోసాః

వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వీపీఆర్ అమృత ధార అన్న పేరుతో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దాదాపు 170 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. మెట్ట ప్రాంత దాహార్తిని తీర్చి వారి జీవన్మరణ సమస్యను పరిష్కరించారు. వీపీఆర్ విద్య ద్వారా పేద పిల్లలకు ఉచిత విద్యనందిస్తున్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వీపీఆర్ భరోసా ద్వారా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో దివ్యాంగులను గుర్తించి వారికి ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ అందజేశారు. ఇప్పటి వరకు దాదాపు 950 మందికి ట్రై సైకిళ్ల అందించారంటే వీపీఆర్ సంకల్పం ఎంత గొప్పదో అర్థం అవుతుంది. నేడు జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు ఎంతో సంతోషంగా బయటకు వచ్చి తమ వసూళ్ళ తాము చేసుకోగలుగుతున్నారంటే అందుకు కారణం వీపీఆర్ అందించిన అందదండలే.

**ప్రతి మహిళ ఆరోగ్యం బాగుండాలని:**

ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి కుటుంబ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 3 కోట్ల రూపాయలు వెచ్చించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌కు అందించిన పింక్ బస్సును కోవూరు రప్పించి నియోజకవర్గ మహిళలందరికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా చేయంచారు. అవసరం అయిన వారికి వైద్య సహాయం కూడా చేశారు. నియోజకవర్గంలో దాదాపు పది వేల మంది మహిళల క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుని ధైర్యంగా జీవిస్తున్నారంటే అది వీపీఆర్ దంపతుల పుణ్యమే.

**వీపీఆర్ నేత్రకు ప్రత్యేక బస్సు**

వీపీఆర్ నేత్ర కార్యక్రమం కోసం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా అన్ని వైద్య పరికరాలతో కూడిన ప్రత్యేక బస్సును తయారు చేయించారు. బస్సులో ఏఆర్ మెషీన్, విజన్ ఎల్ఈడీ ఛార్ట్, ట్రెయిల్ బాక్స్, లెన్సో మీటర్, గ్రేనింగ్ మెషీన్, 15 రకాల బ్రాండెడ్ ఫ్రేమ్స్, బ్రాండెడ్ లెన్స్, లెన్సులు కట్ చేసే కటింగ్ మెషీన్ వంటివి ఉంటాయి. వీటన్నింటికి విభాగాల వారీగా వైద్య నిపుణులు నిరంతరం ప్రజలను పరీక్షిస్తుంటారు.

అన్నీ పరీక్షలు ఉచితమేః

వీపీఆర్ నేత్ర బస్సులో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే ప్రజలకు అన్ని ఉచితంగా అందించనున్నారు. కంటి పరీక్షల దగ్గరి నుంచి కళ్ళజోళ్ళ వరకు బస్సులోనే వాటినితయారు చేయించి అందిస్తారు. ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ముందుగా వైద్య నిపుణులు ప్రజలకు పరీక్షలు నిర్వహించి వారి కంటి సమస్యలను గుర్తిస్తారు. అనంతరం వారి చూపును ఆధారంగా చేసుకుని అద్దాలు అవసరం అయితే వెంటనే మరో విభాగానికి రిఫర్ చేస్తారు. వారు బస్సులోనే అద్దాలు అందించి ప్రజల అభీష్టం మేరకు ఎంచుకున్నఫ్రేమ్‌కు వాటిని సమకూర్చి అందజేస్తారు.

**దశల వారీగా అన్ని నియోజకవర్గాల్లో**

ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తున్న వీపీఆర్ నేత్ర కార్యక్రమం దశల వారీగా నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు విస్తరించనుంది. వరికుంటపాడు మండలంలో ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం.. మరో మండలానికి విస్తరించేలా వీపీఆర్ ఫౌండేషన్ సిబ్బంది ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం చేశారు. ఇలా అన్ని నియోజకవర్గాల్లో ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఇబ్బందులు తొలగించాలన్న సంకల్పంతో ముందుకు సాగనున్నారు.

## జాతి సమైక్యతకు పెట్టిన పేరు సర్దార్ వల్లభాయ్ పటేల్



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రముఖ స్వాతంత్ర్య పోరాట యోధుడు, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ ఉక్కు మనిషిగా ప్రసిద్ధి గాంచిన సర్దార్ వల్లబాయ్ పటేల్ భారతజాతి సమైక్యత దిశగా ఎనలేని సేవలు చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక రాజ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడానికి ఎనలేని కృషి చేశారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై. మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## మాలకొండ హుండీల ఆదాయం రూ.1.06 కోట్లు



**వలేటివారిపాలెం అక్టోబరు 31, ప్రభాతవార్త** మాలకొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ హుండీలును శుకృవారం కొండపైన లెక్కించారు.గత ఆగస్టు 8 నుంచి అక్టోబరు 31 వరకు గల 12 శనివారాలలో హుండీల ద్వారా భక్తులు తమ తమ మొక్కుబడులు, కానుకలు, పిడికిటి రూకలు,నిలువుదోపిడీలను హుండీలలో సమర్పిం చారు. డిప్యూటీ కమీషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ సిబ్బందితోపాటు సేవకులు, బ్యాంకు సిబ్బంది సుమారు 200మంది పాల్గొన్నారు. ఉదయం 9గం॥ల నుంచి మధ్యాహ్నం 3గం॥ల వరకు లెక్కించారు. ప్రదాన హుండీల ద్వారా రూ.1,02,56,994 లు,అన్నదాన హుండీలద్వారా రూ.3,63,706లును వెరసి రూ 1,06,20,700లు మేర నగదును భక్తులు హుండీలలో సమర్పించారు.నగదుతోపాటు 120 గ్రాముల 90మిల్లి గ్రాముల బంగారం, 872గ్రాముల 48మిల్లిగ్రాముల వెండి, విదేశీ కరెన్సీగా 8డాలర్లు, 125పౌండ్స్, 286రియాస్, 110దినార్‌లు సైతం భక్తులు స్వామి వారికి సమర్పించినట్లు ఆలయ డీసీ చంద్రశేఖర్ తెలిపారు.కందుకూరు యూనియన్ బ్యాంక్ అధికారులు వై.లక్ష్మినారాయణ, డి.ప్రసన్నలక్ష్మి,రామాంజనేయులు,రమణమ్మ తదితరులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.నగదును కందుకూరు యూనియన్ బ్యాంకు వలేటివారిపాలెం ఆంధ్రగ్రామీణబ్యాంకుల్లో డిపాజిట్‌చేశారు. ఆలయ అధికారులు డీసీ చంద్రశేఖర్, మోహనరావు, ప్రసాద్‌తోపాటు తెదేపా నాయకులు మాదాల లక్ష్మినరసింహం, లాయర్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి అధికారులకు ,టీడీపీ శ్రేణులకు
## మంత్రి నారాయణ ఆదేశం



**నెల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త-వైద్యం :** సోమశిలజలాశయం,సంగం బ్యారేజ్ లనుంచి పెన్నాకు వరద పోటెత్తుతుండటంతో అధికారులను ,టీడీపీ శ్రేణులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డాక్టర్ పొంగూరు నారాయణ అప్రమత్తం చేసారు. ముందస్తు చర్యలపై టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు దిశానిర్ధేశం చేస్తున్నారు .మంత్రి ఆదేశాలతో టీడీపీ శ్రేణులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షి స్తున్నారు. ఎగువప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో సోమశిలకు వరదనీరు పోటెత్తుతోంది .దాంతో లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు .బీరాపేరు ,బొగ్గేరు నుంచి కూడా వరద ప్రవాహం పెరగటంతో మొత్తం లక్షా 40 వేల క్యూసెక్కుల నీటిని సంగం బ్యారేజీ నుంచి పెన్నాకి విడుదల చేస్తున్నారు .వరద మరింత పెరిగే అవకాశం ఉండటం,నదీ పరీవాహక లోతట్టు ప్రాంతాలకు ముప్పు పొంచి ఉండటంతో మంత్రి నారాయణ జిల్లా అధికారులను ,పెన్నా ప్రభావం ఉన్న పరివాహక ప్రాంత టీడీపీ శ్రేణులను అప్రమత్తం చేసారు. వరదపై ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తూ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు వరదనీటిని అంచనా వేస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాటర్ మానేజ్మెంట్ చేస్తూ సమన్వయంతో పనిచేసి మొంథా తుఫాన్ తరహాలోనే వరద ముప్పును కూడా తప్పించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి నారాయణ ఆదేశాలతో వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు టీడీపీ నేతలు పర్యవేక్షి స్తున్నారు. అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని ప్రభావిత ప్రాంత వాసులకు విజ్ఞప్తి చేస్తున్నారు .జాకీర్ హుస్సేన్ నగర్, కిసాన్ నగర్ లలో లోతట్టు ప్రాంతాల్లోని నివాసప్రాంతాలకు వరద నీరు చేరటంతో నిర్వాసితులను పునరావాస కేంద్రాలకు తరలించి భోజన ఏర్పాట్లు చేసారు .విపత్కర పరిస్థితుల్లో ప్రత్యేక ద్రుష్టి పెట్టి ముందస్తు చర్యలతో తమకు అండగా నిలుస్తున్న మంత్రి సేవల పట్ల నగర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామస్థుల సంతకాల సేకరణ



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోడూరు పంచాయతీ పరిధిలో సంతకాల సేకరణ చేపట్టారు. కావాలి రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో మత్స్యకార నాయకుడు పామాంజి దుర్గా రావు కొత్తపట్టపు పాళెం, నడింపాలెం, రాజీవనగర్ కాలనీ, గిరిజన కాలనీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గ్రామస్థులు స్వచ్ఛందంగా సంతకాలు చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాము, పవన్, సతీష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ముమ్మరంగా సంతకాల సేకరణ



**ఆత్మకూరు, అక్టోబరు31, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను నిరసిస్తూ వైఎస్ఆర్‌సిపి నాయకులు నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సి పల్ పరిధిలో శుక్రవారం ముమ్మరంగా నిర్వహించారు. వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపుమేరకు ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి సూచనలతో మున్సిపల్ పరిధిలో 3,15వ వార్డుల్లో నిర్వహించారు. 15వ వార్డులో వైఎస్ఆర్‌సిపి వార్డు ఇన్‌చార్జ్ రహీం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. మెడికల్ కళాశాలల ప్రవేటీకరణతో పేద విద్యార్థులు వైద్యవిద్యకు దూరమవుతారని, ప్రతి ఒక్కరూ మెడికల్ కళాశాలల ప్రవేటీకరణను అడ్డుకునేందుకు ముందుకు రావాలన్నారు. 3వ వార్డులో వైసిపి పట్టణ కార్యవర్గ సభ్యుడు షేక్ షారూక్ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వార్డు పరిధిలో ప్రతి ఇంటికి వెళ్ళి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎస్టీ నాయకుడు వై.భాస్కర్, మైనార్టీ నాయకుడు షేక్ ఖాదర్‌బాష, బిసి నాయకుడు సి.హెచ్.వెంకటేశ్వర్లు, చీర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎంపీపీ అవిశ్వాస తీర్మానంపై హైటెన్షన్ వాతావరణం



**వింజమూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** వింజమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఎంపీపీ అవిశ్వాస తీర్మానంపై ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కావలి ఆర్డీఓ వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య హై డ్రామా చోటు చేసుకుంది. మండలానికి మొత్తం 12 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా, 11 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. వారిలో ఎనిమిది మంది ఎంపీటీసీలు ఎంపీపీ మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా ఓటు వేయడంతో అవిశ్వాస తీర్మానం ఆమోదించబడింది. అవిశ్వాస తీర్మానం ముందు ఎంపీపీ మోహన్‌రెడ్డి ఆగ్రహంతో ఊగిపోయారు. తనపై కుట్ర చేస్తున్నారని నా పరువు తీయాలని చూస్తున్నారని ఎంపీపీ పదవిలో తెలుగుదేశం నాయకులమే కాబట్టి కూర్చొని మాట్లాడుకుంటే సరిపోతుందని మండిపడ్డారు. అవసరమైతే తన పరువు పోతే ఆత్మహత్య చేసుకుంటానంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఆగ్రహావేశంలో కాటేపల్లి ఎంపీటీసీతో తాను ఖర్చు పెట్టిన డబ్బులు ఇచ్చి మీరు ఎక్కడికైనా వెళ్లిపోండి అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సమావేశ మందిరంలో కాలుతో కుర్చీని తన్ని ఆవేశంతో ఊగిపోయాడు. ఈ పరిణామాలతో సమావేశ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొద్దిసేపు అరుపులు కేకలు మధ్య అవిశ్వాసం ఆమోదం పొందింది. తదుపరి కలెక్టర్ ఆమోదం తెలిపిన వెంటనే అనంతరం చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆర్డీవో వంశీకృష్ణ తెలిపారు. వింజమూరు ఎంపీపీ అవిశ్వాస తీర్మానం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది.

## అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలి



**కావలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** అవినీతి వ్యతిరేక చట్టాలవపై అవగాహన పెంచుకొని మహాత్మా గాంధీ కలలు కన్న అవినీతి రహిత సమాజాన్ని నిర్మించాలని లోక్ అదాలత్ సభ్యులు యం.మలకొండా రెడ్డి కోరారు.కావలి రూరల్ మండలం తుమ్మల పెంట గ్రామం లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ కె. వి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో అవినీతి నిర్మూలన పై శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు.విజిలెన్స్ వారోత్సవాల సందర్భం గా మాలకొండారెడ్డి మాట్లాడారు అవినీతి వ్యతిరేక చట్టాల పై ప్రజలు అవగాహన పెంచుకోవాలి అని అన్నారు.మన దేశ ఆర్థిక , రాజకీయ , మరియు సామజిక పురోగతి కి అవినీతి ఒక ప్రధాన అవరోధము అని తెలిపారు.ముఖ్యముగా అవినీతి ని నియంత్రించడానికి కేంద్ర స్థాయి లో సి.వి.సి, సి.బి.ఐ, లోక్ పాల్ రాష్ట్ర స్థాయి లో ఎ.సి.బి,సి.ఐ.డి,లోక యుక్తా ద్వారా అవినీతి ని నిర్మూలించడానికి కృషి చేస్తున్నారని అన్నారు . లంచం ఇవ్వడము తీసుకోవడము నేరం అని తెలిపినారు.పెరుగుతున్న అవినీతి ని నియంత్రణ చేయడానికి ప్రజా ప్రతినిధులు,పౌర సంస్థలు నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు అధికారి యస్.శ్రావణి,బి.మహేంద్ర,బ్యాంకు సిబ్బంది ఖాతాదారులు పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో కోటి సంతకాల ఉద్యమం



**కావలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 3, 6,31 వార్డులలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల ఉద్యమం కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణంలోని 3,6,31 వార్డుల ప్రజలు సంతకాలు చేయడం జరిగింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మూడవ వార్డు ఇంచార్జ్ మండలి కృష్ణారావు, వైసిపి నాయకులు నాయబ్ రసూల్, జమీర్, గుడిపల్లి సురేష్, కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



**కొడవలూరు,అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండల ంలోని నార్త్ రాజుపాలెం పంచాయతీ పునరావాస కేంద్రంలో తుఫాన్ వలన తలదాచుకున్న గిరిజనులకు ప్రభుత్వ ఆదేశాలతో నిత్యవసర సరుకులు తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి మండల అధ్యక్షులు నాప వెంకటేశ్వర నాయుడు చేతుల మీదగా బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో నాపా మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా గత నాలుగు ఐదు రోజులుగా బాధితులకు ప్రభుత్వ హైస్కూల్లో పునరావాసం కల్పించడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పునర్వాస కేంద్రాల్లో ఉన్నటువంటి వారికి నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తహశీ ల్దార్,ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ వినాయక గిరిజన కాలనీకి చెందిన 40 మంది కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో11 రేషన్ దుకాణంలో నిత్యావసర సరుకులు ఇవ్వడం, 3వేలు నగదు బాధితులు అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. అకౌంట్లో లేనివారికి బ్యాంక్ , పోస్ట్ ఆఫీస్ ద్వారా అకౌంట్ నమోదు చేయించడం జరుగుతుందని తెలియజేశారు. బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కరకట మల్లికార్జున్, గ్రామ పార్టీ అధ్యక్షులు మందిపాటి రమణారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మయూరి సిద్ధార్థ , తెలుగుదేశం పార్టీ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తువ్వర ప్రవీణ్ కుమార్, జిల్లా బీసీ సెల్ నాశనం ప్రసాద్, మాజీ ఉపసర్పంచి పాటు రమేష్ బాబు, పెమ్మారెడ్డి పాలెం యువ నాయకులు బద్దిపూడి సూర్య, గోళ్ళ బాబి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, స్థానిక వీఆర్వోలు ప్రియదర్శిని, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను తెలుసుకుని సమస్య పరిష్కరించుకోండి ఎంపీడీవో



**కొడవలూరు అక్టోబర్ 31 ప్రభాత వార్త:**మండలంలోని కొడవలూరు పంచాయతీ ములకట్ట సంఘంలో సివిల్ హక్కులు చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం పలు శాఖ అధికారులతో ఎంపీడీవో వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల కోసం ఎన్నో చట్టాలను తీసుకురావడం వాటిని తెలుసుకొని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వివరించి తెలిపారు. ఇల్లు, స్థలాలు, రేషన్, పెన్షన్, జాబ్ కార్డ్ , ఆధార్ పొందవచ్చు అని తెలియజేశారు. ఆధార్ లేకపోతే ఎంతమంది అనర్హులుగా ఉన్నారో తెలిపినట్లైతే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆధార్ పొందిన వారికి ఎన్ ఆర్ జి ఎస్ పథకం ద్వారాజాబ్ కార్డు రావడం జరుగుతుంది. రోజువారి కూలి వేతనం 300 రూపాయలు వేతనం పొందవచ్చని, అలాగే రేషన్ కార్డు కూడా మంజూరు కావడం అవగాహన కల్పించారు.గిరిజనులకు ఏ సమస్య ఉన్న స్వచ్ఛందంగా తెలిపి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం వివిధ శాఖ అధికారులు చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సారంగపాణి, విద్యాశాఖ అధికారిని వసంతకుమారి, డిప్యూటీ ఇంచార్జ్ ఎంపీడీవో మురళి, ఏపీఎం కృష్ణవేణి, గుండాలమ్మపాలెం సొసైటీ చైర్మన్ బద్వేల్ వినీల్ కుమార్ రెడ్డి, పార్లపల్లి నీటి సంఘ డైరెక్టర్ నక్క రమణయ్య, సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, టిడిపి కొడవలూరు యువ నాయకులు కోవూరు వెంకీ, వీఆర్వో శ్రీనివాసులు, గ్రామ అధ్యక్షులు జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

## వైద్యకళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ



**దగదర్తి, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం వైద్యకళాశాలలను ప్రైవేటీకరణ కారణంగా తీవ్ర నష్టం జరుగుతుందని దీనికి వ్యతిరేకంగా శుక్రవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెలినేని మహేష్ నాయుడు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో సంతకాల సేకరణ చేపట్టామని మహేష్ నాయుడు తెలిపారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 17 వైద్య కళాశాలల నిర్మాణాలు చేపట్టగా ఏడు మెడికల్ కళాశాలలు పూర్తయ్యాయని మిగిలిన కళాశాలల నిర్మాణాలను చేపట్టాల్సింది పోయి పీపీపీ విధానాన్ని తీసుకువచ్చి ప్రైవేటు పరం చేస్తామనడం దుర్మార్గమని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్య, వైద్యం పేదలకు అందాలని అనేక సంక్షేమ కార్యక్రమాలు అందించారని కూటమి ప్రభుత్వం దానికి భిన్నంగా పేదల సంక్షేమాన్ని వారి ఆరోగ్యం పై చిన్న చూపు చూస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు తాళ్లూరు శేఖర్ నాయుడు, యువత అధ్యక్షులు వట్టికాళ్ల మాధవరావు, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్ రెడ్డి, వివేక్ రెడ్డి, వెంకట రమణయ్య, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో బియ్యం, సరుకులు పంపిణీ సొసైటీ చైర్మన్ వినీల్ రెడ్డి



**కొడవలూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**మండల కేంద్రం మూలకట్ట సంగం గిరిజన కాలనీలో తుఫాను ప్రభావిత ఉండడం వలన ఆ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి అక్కడ ఉన్నటువంటి బాధితులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో బాధితులకు బియ్యం, నిత్యవసర సరుకులు గుండాలమ్మ పాలెం సొసైటీ చైర్మన్ బద్వేల్ వినీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ వలన ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఎప్పటికప్పుడు అధికారులను, నాయకులను సమాచారం అడిగి తెలుసుకుంటూ ప్రజలకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సారంగపాణి ఆధ్వర్యంలో ఒకటవ చౌక దుకాణం లో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో మురళి, వీఆర్వో శ్రీనివాసులు, గుండాలమ్మ పాలెం సొసైటీ డైరెక్టర్ పంది శ్రీనివాసులు, పార్లపల్లి నీటి సంఘ బిట్టు 2 డైరెక్టర్ నక్క రమణయ్య, గ్రామ యువ నాయకులు కోవూరు వెంకీ, జిలాని భాష, నాయబ్, భాషి, నవాజ్, సుకుమార్, డీలర్ చెరుకూరు లక్ష్మీ భారతి తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ తర్వాత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి



**మనుబోలు అక్టోబర్ 31 ప్రభాతవార్త :** తుపాన్ వచ్చిన తరువాత జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వ వైద్యధికారిణి డాక్టర్ మొహసీన అన్నారు. మనుబోలు ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తుఫాన్ వచ్చినర తరువాత నిల్వ ఉన్న వాటిని తొలగించాలన్నారు. వాటర్‌ని క్లోరినేషన్ చేయించాలన్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సూచించారు. దొమల వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాదులు ప్రబతుతున్నాయన్నారు. అందుకు తగు జాగ్రత్తలు తప్పనిసరి అన్నారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరమణయ్య, శ్రీరమ్య, జయలక్ష్మి,రాజేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.

## వాహన దారులు తప్పని సరిగా నిభందనలు పాటించాలి



**రాపూరు,అక్టోబరు31ప్రభాతవార్త :** వాహనదారులు తప్పని సరిగా రవాణా శాఖ నిబంధనలు పాటించాలని రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్ కోరారు. శుక్రవారం ఆయన రాపూరు బస్టాండ్‌లో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వాహనదారులకు అన్‌లైన్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట రాజేష్ మాట్లాడుతూ వాహనదారులు తప్పని సరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, ప్రతి ఒక్క వాహనానికి తప్పని సరిగి ఇన్యూరెన్స్, ఫిట్‌నెస్, పోల్యూషన్ సర్టిఫికేట్లు కలిగి వుండాలని తెలిపారు. ఇలా లేని పక్షంలే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈయన వెంట పలువురు పోలీసు సిబ్బంది వున్నారు.

## శ్రీ పార్వతీ పరమేశ్వర శిఖర ప్రతిష్ట వైభవంగా



**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** పొట్లపూడి గ్రామంలోని శ్రీ పార్వతీ పరమేశ్వర చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో నూతన గాలిగోపుర శిఖర ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకు లు మైలవరపు మణికంఠ స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు యజ్ఞావజ్జల పద్మనాభ శర్మ, పార్థసారథి, రఘురాంశర్మ, పుష్పగిరి పవన్ తదితరుల సహకారంతో ఈ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వేలాది భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి శివపార్వతులను దర్శించుకున్నారు. ఈ మహోత్సవంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొని భక్తుల ఉత్సాహాన్ని అభినందించారు. స్థానిక వైకాపా నాయకులు చిల్లకూరు సుధీర్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రధాన పాత్ర పోషించారు. గ్రామ భక్త సమాజం పట్ల ఆయన చూపిన సేవా భావం, ధార్మిక కార్యక్రమాల పట్ల చూపిన ఆత్మీయత ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ శిఖర ప్రతిష్ఠను విజయవంతం చేశారు. గత 27 నుంచి 31 వరకు జరిగిన ఈ ఐదు రోజుల శివపార్వతీ శిఖర ప్రతిష్ఠ ఉత్సవాలు భక్తి శ్రద్ధల నడుమ ముగిశాయి.

## సర్వేపల్లి లో సర్వం దోపిడి



**వెంకటాచలం, అక్టోబరు 31, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సర్వేపల్లిలో సర్వం దోపిడికి గురి అవుతున్నాయని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం వెంకటాచలంలోనే కసుమూరు రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కాకాణి ప్రారంభించారు.గొలగమూడి రోడ్డు వద్ద నుంచి కాకాణికి భారీగా కార్యకర్తలు బైక్ ర్యాలీ తో మండల వెంకటశేషయ్య ఆధ్వర్యంలో కసుమూరు పార్టీ కార్యాలయం వరకు ఘణంగా స్వాగతం పలికారు.అనంతరం రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ నాయకులతో కలిసి వైయస్సార్ పార్టీ కార్యాలయాన్ని కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వేపల్లిలో సోమిరెడ్డి అవినీతి అక్రమాలకు అడ్డు,అదుపు లేకుండా పోయిందన్నారు.సోమిరెడ్డి తన అనుచరులతో ధర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బూడిద తరలించే ఒక్కో బంకర్ నుండి 300 రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారు.డబ్బులు కట్టని బంకర్ల డ్రైవర్ల పై మారణాయుధాలతో దాడికి పాల్పడడం దారుణమన్నారు.బంకర్ డ్రైవర్లు స్థానిక పోలీసులకు మొర పెట్టుకున్నా స్పందన లేదన్నారు.బాధితులు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్లడంతో, ఎస్పీ స్పందించి, జిల్లా పోలీసు బలగాలను పంపడంతో దాడులకు పల్పడిన వారు పరారయ్యారున్నారు.చంద్రబాబు, లోకేష్ లు పరిశ్రమలు రాష్ట్రానికి రావాలని పదేపదే మాట్లాడుతున్నా, సోమిరెడ్డి దౌర్జన్యాల వల్ల పరిశ్రమలు వెళ్లిపోతున్నాయన్నారు.సోమిరెడ్డికి వెంకటాచలం సర్పంచ్ ను తొలగించడం కాదు, ఎన్నికైన సర్పంచ్ ను రీకాల్ చేయడానికి ఓటింగ్ కు సోమిరెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు.సర్వేపల్లిలో చేస్తున్న దోపిడిని అడ్డుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోనే సర్పంచులు,ఎంపిటిసిలు అన్ని గ్రామాల నుంచి వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## సంగంలో 160 కెవి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



**సంగం అక్టోబర్ 31 ప్రభాతవార్త :** సంగంలో బండారు మిట్ట హైస్కూల్ సెంటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 160 కెవి ట్రాన్స్ పార్మర్లను బుచ్చి సబ్‌డివిజన్ ఏడి సతీష్ ,ఏఇ మన్మ ధరవావు ,టిడిపి నాయకులు సొసైటీ అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి , సీనియర్ నాయకులు కర్నాటి రవీంద్ర రెడ్డితో కలిస్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడి సతీష్ మాట్లా డుతు దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో గ్రామంలో లో ఓల్టేజి సమస్యకు చెక్ పెట్టేందుకు మొట్టమొదటి సారిగా 160 కెవి ట్రాన్స్ పార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట విద్యుత్ శాఖ సిబ్బంది ఉన్నారు.

## నాగుల వెల్లటూరు క్షేత్ర సహాయకులు విదుల నుండి తొలగింపు

**చేజర్ల అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని నాగుల వెల్లటూరు గ్రామానికి చెందిన జాతీయ గ్రామీణ ఉపాధీ హామి పథకం క్షేత్ర సహాయకులు పోలిపోగు తిరుపతయ్యను విధుల నుండి తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా నీటి యాజమాన్యం సంస్థ అధికారులు ఉత్తర్వులు శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యలయంలో అందడం జరిగింది. గ్రామంలో ఉపాధీ హామి పనుల్లో సామాజిక తనీకిల్లో భాగంగా అవినీతి అక్రమాలు జరిగినట్లు అధికారులు జిల్లా అధికారులకు నివేదిక పంపడం జరిగింది. ఈ నవేదికలు నిజమని తేలడంతో తొలగించడం జరిగింది. ఈ విషయమై ఎంపిడిఒ అమర్‌ను వివరణ కోరగా క్షేత్ర సహాయకులను తొలగించడం వాస్తవమేనని ఆయన తెలిపారు.

## దండు కుటుంబానికి అండగా ఉంటాం..సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

**ముత్తుకూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** మండలంలోని పిడతాపోలూరు పంచాయితీలో దుత్తపాడు గ్రామానికి చెందిన దండు ఏడుకొండలు అకాల మరణం చెందడంతో శుక్రవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆయన భౌతికకాయం వద్ద నివాళులు అర్పించారు. దండు మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. స్థానిక టిడిపి నాయకులు దండు శ్రీనివాసులు దగ్గరుండి అంత్యక్రియల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఆధార్ సెంటర్‌లను సద్వినియోగం చేసుకొండి -హెచ్‌ఎం



**వలేటివారిపాలెం అక్టోబరు 31, ప్రభాతవార్త :** ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పోకూరు హైస్కూలు హెచ్‌ఎం రవీంద్ర విద్యార్థులకు తల్లిదండ్రులకు సూచించారు. ఆధార్ కార్డుల్లో నెలకొన్న తప్పులను సవరించు నిమిత్తం పోకూరులో గత 24వ తేదీ నుంచి ఆదార్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు సుమారు 100మంది మాత్రమే తమ కార్డుల్లో నెలకొన్న తప్పులను సవరించుకున్నట్లు తెలిపారు. ప్రధానంగా అపార్‌కార్డులు మంజూరుకు ఎదురవుతున్న ఇబ్బందులును అదిగమించడానికి కార్డుల్లో నెలకొన్న అక్షరదోషాలుతోపాటు కేవైసీ సరిచేసుకోవాల్సిన అవసరముందని ఆయన వివరించారు. ఆదార్ కేంద్ర టెక్నీషియన్ ఆస్మా మాట్లాడుతూ ఉచితంగా నిర్వహించే ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. విద్యార్థులతోపాటు అవసరమైన వారంతా ఈ కేంద్రాన్ని లేదా బడేవారిపాలెం సచివాలయాన్ని సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది అర్జీదారులు పాల్గొన్నారు.

## పోలినేనిపాలెంలో పారిశుధ్యచర్యలు



**వలేటివారిపాలెం అక్టోబరు 31 ప్రభాతవార్త :** ఇటీవల మొంథా తుపాన్ వర్షాల అనంతరం పోలినేనిపాలెంలో పారిశుధ్యచర్యలు చేపట్టారు. సర్పంచ్ అనుమోలు అమరేశ్వరిసుబ్బారావు ఆధ్వర్యంలో బ్లీచింగ్ చల్లడం, క్లోరినేషన్ చేయడం తదితర పనులు చేపట్టారు. ప్రదాన వీధుల్లో నిలిచిన నీటిని తొలగించారు. మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర కార్యదర్శి వెంకటేశ్వర్లుతోపాటు పలువురు పాలొన్నారు.

## సిచవాలయ ఆకస్మిక తనిఖీ



**వలేటివారిపాలెం అక్టోబరు 31 ప్రభాతవార్త :** మండలంలోని బడేవారిపాలెం సచివాలయాన్ని శుకృవారం స్దానిక ఎంపీడీవో వై.శంకరరావు ఆకస్మికంగా తనిఖీచేశారు.హాజరు పట్టీని పరిశీలి ంచారు. పలువురు సిబ్బంది గైరుహాజరవడం ,మరికొ ందరు సమయపాలన పాటించకపోవడం, మూవ్‌మెంట్ రిజస్టర్ నిర్వహించకపోవడం తదితర లోపాలను ఆయన గుర్తించారు.ముందుస్తు సమాచారం లేకుండా ఆయా శాఖాధికారుల పనుల్లో నిమగ్నమవుతున్నట్లు పలువురు తన దృష్టికి తీసుకొచ్చినట్లు ఎంపీడీవోతెలిపారు. ఈ విషయమై సంబందిత అధికారులుతో మాట్లాడతానని ఆయన అన్నారు.ప్రతి ఉద్యోగి నిబందనల మేరకు చిత్తశుద్ది అంకితభావంతో పనిచేయాలన్నారు.

## పోలీస్ స్టేషన్ కు ప్రసన్న,చలపతి హాజరు



**కొడవలూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**గత నెల 20 తేదీన డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ వీరి చలపతిరావు, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై, మరియు మరో 18 మంది వైసీపీ నాయకులపై నమోదైన కేసులో నెల్లూరు జిల్లా కోర్టులో బెయిల్ మంజూరైన నేపథ్యంలో కోర్టు ఆదేశాల మేరకు మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పి.ఎ.సి నల్లపరెడ్డి, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వీరి శుక్రవారం కొడవలూరు పోలీస్ స్టేషన్ కి వెళ్లి పోలీసుల సమక్షంలో వీరు సంతకాలు చేశారు.

## రైతులకు యూరియా కార్డులు పంపిణీ



**విడవలూరు, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని దంపూరు గ్రామ రైతులకు యూరియా కొరత ఉండకూడదని ఆలోచనతో జిల్లా వ్యవసాయ అధికారి, కోవూరు ఏడి , మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు యూరియా కార్డులు గ్రామ వ్యవసాయ అధికారిని తువ్వర కవిత పంపిణీ చేశారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి రైతుకు యూరియా కార్డులు ఇవ్వడం జరుగుతుంది. ప్రతి రైతు యూరియా విధానాన్ని క్రమ పద్ధతిలో వాడుకుంటూ పంటలు సాగు చేసుకోవాలని తద్వారా అధిక దిగుబడులు రావడం జరుగుతుందన్నారు.

## రైతాంగాన్ని ఆదుకునేది ఎన్‌డిఏ ప్రభుత్వం
## బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షులు కుమారస్వామి



**చేజర్ల అక్టోబర్ 31 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఇటీవల సంభవించిన పెను తుఫానులకు పలు జిల్లాలో రైతులకు పంట నష్టం జరిగిందని ఆపంటనకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించేలా ఏన్డీఏ ప్రభుత్వం చొరవ చూపుతుందని బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమార్‌స్వామి అన్నారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా చేజర్ల మండలం కాకివాయి గ్రామంలో అకాల వర్షాలు తుఫాన్ మూలంగా దెబ్బతిన వరి పంట పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవడంలో రాష్ట్రంలోని చంద్ర బాబు నాయుడు ప్రభుత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అన్ని వేళలా ముందు ఉందని అన్నారు. గత వైపిపి ప్రభుత్వం హయాంలో తుఫాన్ సంభవించిన రైతులు నష్టపోయిన ఏళ్ళు గడిచిన సాయం రైతులకు అందేది కాదని ప్రస్తుతం రాష్ట్రంలో ఏన్‌డిఏ ప్రభుత్వం నష్టం జరిగిన వెంటనే స్పందించి రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపడుతుందని తెలిపారు. సుమారు 100 ఎకరాలు ఎడగారు వరి పంట తుపాన్ ప్రభావంతో పూర్తిగా దెబ్బతిన్నదని సుమారు 40 పైగా రైతులు ఉన్నారని తెలియజేశారు. దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారం వచ్చే విధంగా జిల్లా రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.సోమశిల ప్రాజక్టు సంబందించి కెనాల్ త్రీ ద్వారా జలాలు ఆలస్యంగా రావడం వల్ల పంట ఆలస్యమైందని దీంతో రైతుల పాలిట శాపమైందనీ దీంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రరెడ్డి, బిజెపి కిసాన్ మోర్చ అధ్యక్షులు వినయ్ నారాయణ, భిజెపి జిల్లా ఉపాధ్యాక్షులు బత్తల కృష్ణయ్య, మండల బిజెపి అద్యక్షులు గుండాల విజయ్‌బాస్కర్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు కుంకు బాలయ్యానాయుడు, కాకివాయి గ్రామ సర్పంచ్ కొమ్మి సుబ్బా నాయుడు, బిజెపి నాయకులు వేణుగోపాల్ నాయుడు, ఒర్సు పెంచలయ్య, చిన్నారెడ్డి తదితర బిజెపి నాయకులు పాల్గోన్నారు.



## పౌర హక్కులపై అవగాహన సదస్సు



**సైదాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాగనరామాపురం గ్రామంలో ఉన్న కొత్త బడి సెంటర్‌లో నివసిస్తున్న ఎస్టీ కాలనీలో తహసీల్దార్ ఎం.సుభద్ర ఆధ్వర్యంలో సివిల్ రైట్స్‌డే సందర్భంగా మండల స్థాయి అధికారులు ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కల్పించే పౌర హక్కులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వచ్చా రు. ముఖ్యంగా తాగునీరు, కరెంటు, పింఛన్, రేషన్ బియ్యం,శానిటేషన్ పలు సమస్యలను అధికారులకు వివరించారు. వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## చట్టాలపై గిరిజనులు అవగాహన పెంచుకోవాలి



**కోవూరు,అక్టోబరు 30 ప్రభాతవార్త :** మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలపై గిరిజనులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గిరిజన కాలనీలో శుక్రవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గిరిజన ప్రాంతాల్లో అనేక ఇబ్బందులు ఉండేవని ప్రస్తుతం ఎక్కడా అటువంటి పరిస్థితి లేదన్నారు. గిరిజనులు ఏమైనా సమస్య ఉంటే ఈ సభ దృష్టికి తీసుకువస్తే వాటిని సాధ్యమైనంత త్వరలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి నెల ఆఖరు తేదీల్లో ఇటువంటి కార్యక్రమాలను గిరిజన ప్రాంతాల్లో నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపీడీవో శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ గిరిజ కుటుంబాల్లో ఇప్పటికీ అనేకమంది ఆధార్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారి కొరకు ఎన్నిసార్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసినా ఆశించిన మేర వారు సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. ప్రభుత్వం ద్వారా ఏ పథకం వారికి రావాలన్నా ఆధార్ తప్పనిసరి అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం జిల్లా అధికారుల సూచనల మేరకు మంగళవారం మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో గిరిజనులకు సంబంధించి పూర్తి డేటాను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్తి పారదర్శకతతో పాటు ప్రతి కుటుంబానికి సంబంధించి పూర్తి వివరాలు ఇందులో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఏపీఎం సుబ్బరాజు మాట్లాడుతూ ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందని వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య మాట్లాడుతూ ఇటువంటి అవగాహన కార్యక్రమాలను గిరిజనులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, వెలుగు సీసీ రాము, సంక్షేమాధికారి పద్మ, పంచాయతీ కార్యదర్శి సలీమ్, వీఆర్‌వో నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఘన నివాళులు



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో శుక్రవారం మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయిని భారతి మాట్లాడుతూ అటువంటి మహనీయుల చరిత్రను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి , ఉపాధ్యాయులు పద్మరేఖ, రజిత, పాఠకులు , విద్యార్థులు ఉన్నారు.

## రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కోవూరు మండల స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రహీమ్ మాట్లాడుతూ మండల స్థాయిలో వ్యాసరచన పోటీలకు ఎంపిక చేసిన విజేతలను గుర్తించి అనంతరం కోవూరు నియోజకవర్గ స్థాయి పోటీలు నిర్వహించడం జరుగు తుందన్నారు. వీరిలో ఒక విజేతను ఎంపిక చేసి వారిని విజయవాడలో జరిగే అసెంబ్లీ సమావేశాలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి, డాక్టర్ ఆలీ అక్బర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించాలి



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు, వేగూరు గ్రామాల్లో మొంథా తుపాన్ వలన నష్టపోయిన ఉద్యానవన పంటలను క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా నిమ్మ పరిశోధన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ హెడ్ డాక్టర్ ఎం. రామయ్య నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమలపాకు తోటల్లో నిలిచిన నీటిని తీసివేసి బ్లయిడ్ టాక్స్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి వీటితో పాటు 1919.. 5 గ్రాములను లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అనంతరం వాలిన చెట్లను పైకి లేపి మట్టిలో గుచ్చి తీగలను అవిసికి అల్లాలన్నారు. అరటి తోటలో నిలిచిన నీటిని తీసివేసి చెట్టుకు 100 గ్రాముల యూరియా , 80 గ్రాముల పొటాష్, కార్బండిసమ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. వేగూరు గ్రామంలో బొప్పాయి, సంపంగి , కూరగాయల తోటలను పరిశీలించి వాటి నివారణకు గానూ మ్యాంకోజెఫ్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ విధంగా వారం వ్యవధిలో 2 సార్లు పిచికారి చేస్తే తెగుళ్ల నివారించవచ్చన్నారు. ఈ పరిశీనలో ఉద్యానవన అధికారి కార్తీక్, వీఏఏ కీర్తన, గ్రామ ఉద్యానవన అసిస్టెంట్ శిరీష, తదితరులు ఉన్నారు.

## నూతన దపంతులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని కోదండరామ స్వామి దేవస్థానంలో శుక్రవారం కోవూరు పంచాయతీ గమళ్లపాలెం గ్రామానికి చెందిన బండ్ల శ్రీనివాసులు - సుగుణ మ్మ కుమారుడు విజయ్‌కుమార్, శరణ్యకుమారి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవ రులను మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకు మార్‌రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైసీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, ఇందుకూరుపేట, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులురెడ్డి, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైసీపీ నాయకులు కలువబాల శంకర్‌రెడ్డి, కవరగిరి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా కార్తీక శుక్రవారం పూజలు



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాస శుక్రవారం పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందనర్భంగా మహిళలు కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.

## ఇందిరాగాంధీ 41వ వర్ధంతి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** నెల్లూరు ఇందిరా భవన్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కూడా జయ ప్రదంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరుజిల్లా అధ్యక్షులు దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారత చరిత్రలో ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ దేశ అభివృద్ధికి అనేక సంస్కరణలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. గరీబీ హఠావో నినాదం ద్వారా పేదల్లో ఆత్మవిశ్వాసం నింపారని, 14 బ్యాంకులను జాతీయం చేసి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశారని పేర్కొన్నారు. 1970లో రాజభరణాలను రద్దు చేసి సామాజిక సమానత్వానికి మార్గం సుగమం చేసినందునే ఆమె ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. 1974 లో ఫోఖ్రాన్‌లో మొదటి అణు పరీక్షలు నిర్వహించి దేశ శక్తివంతమైన దేశాల సరసన నిపారని ఆయన తెలిపారు. 1971 లో పాకిస్థాన్ ప్రధానమంత్రి జుల్ఫికర్ అలీ భుట్టోతో చారిత్రాత్మకమైన సిమ్లా ఒప్పందం కుదుర్చుకోవడం, రష్యాతో 20 సంవత్సరాల శాంతి ఒప్పందం చేయడం ద్వారా విదేశీ సంబంధాలను బలపరిచారని గుర్తు చేశారు. అలీనోద్యమానికి నాయకత్వం వహించి ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఇందిరాగాంధీ 1971లో భారతరత్న పురస్కారం అందుకున్న తొలి మహిళగా చరిత్రలో నిలిచారని అన్నారు. ఇందిరమ్మ పేరు భారత చరిత్రలో ఎప్పటికి నిలిచిపోతుంది అంటూ ఆయన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఇన్‌చార్జి ఏటూరు శ్రీనివాసులురెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాల సుధాకర్, నెత్రాంబాక మోహన్‌రెడ్డి, పప్పర్తి గణేష్‌బాబు, అల్లావుద్దీన్, ఫజలుద్దీన్, నాగిరెడ్డి, రాజేష్ రెడ్డి, కిషోర్, మల్లిఖార్జునరెడ్డి, అరవ దాసు, మోహన్, సంజయ్, ఇర్ఫాన్, బద్రి, యుగంధర్, రూర్జహాన్, హనీఫ్, హితేంద్ర తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కండలేరు మట్టికట్ట పటిష్టతకు నిధుల కేటాయింపుకు సహకరించండి



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** 68వ టీఎంసీల సామర్థ్యం గల కండలేరు ఎర్త్ డ్యాం మట్టికట్టను పటిష్ట పరచాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ అన్నారు. ఈ మేరకు ఆయన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మిడతల రమేష్ మాట్లాడుతూ కండలేరు ఎర్త్ డ్యాం 11 కిలో మీటర్ల మట్టికట్ట నిర్మాణం పూర్తయి 30 సంవత్సరాలు అయిందన్నారు. సాధారణ మెయింటెనెన్స్‌లో భాగంగా మట్టికట్టను పటిష్ట పరచాల్సిన అవసరం ఉందన్నారు. కండలేరు డ్యామ్ అంతరాష్ట్ర ప్రాజెక్టు అయినందున నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని మస్తాన్‌రావుకు విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం అంచనాల ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని రాజ్యసభ సభ్యులు లేదా మస్తాన్‌రావు హామీ ఇచ్చినట్లు రమేష్ తెలిపారు.

## ప్రకృతి విపత్తుల్లో అప్రమత్తత అవసరం



**నెల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల విద్యార్థులకు సిబ్బందికి శుక్రవారం ప్రకృతి తుఫాన్ విపత్తులపై అవగాహన, శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, డిజాస్టర్ కోఆర్డినేటర్ దాసరి రాజేంద్ర ప్రసాద్ తుఫాన్ విపత్తుల గురించి వివరిస్తూ, ప్రధానంగా తుఫాన్ విపత్తులు మూడు రకాలుగా ఉంటాయని అవి తుపాన్ రాకముందు , తుఫాన్ సమయంలో తుఫాన్ అనంతరం సంభవించే విపత్తుపై ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ సమయంలో ఆపదలో ఉన్న వ్యక్తులను ఏ విధంగా ఎమర్జెన్సీ రెస్క్యూ పద్ధతి ద్వారా కాపాడవచ్చు. అలాగే ఎమర్జెన్సీ లిఫ్ట్‌ను ఎలా చేయాలో తెలిపారు. అలాగే అలాంటి అత్యవసర సమయంలో మన సొంత పరికరాలతో ఎలా స్ట్రెచ్చర్ తయారు చేసుకోవాలో వివరించడం జరిగింది. ఇలాంటి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ గురించి అవగాహన కలిగి ఉండటం ద్వారా మన చుట్టూ ఇలాంటి ప్రమాదాలు ఏమైనా సంభవించినప్పుడు మనం వారిని ఆపద నుంచి రక్షించవచ్చని తెలిపారు. అనంతరం డిజాస్టర్ కోఆర్డినేటర్ సుందర్‌రాజా, విద్యార్థులకు, సిబ్బందికి శిక్ష ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ ఫిజియోథెరపీ వైద్యులు గుడ్లూరు వాసు, కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీధర్‌రెడ్డి, ట్రైనింగ్ ఆఫీసర్ హుస్సే భాషా తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవునికి మహారుద్రాభిషేకం



**నెల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త –వైద్యం :** సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ త్యాగరాజ కళ్యాణ మండపంలో నవంబర్ 2వ తేదీ ఆదివారం నాడు ఈ శ్వరునికి మహా రుద్రాభిషేకం జరుగు తుందని సింహపురి ధార్మిక సంస్థ అధ్యక్షుడు, బ్రాహ్మ ణ కార్పొరేషన్ డైరక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. బాలాజీ నగర్ త్యాగరాజ కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో భువనేశ్వరి ప్రసాద్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కార్తీక మాసంలో ఈశ్వరునికి మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. కళ్యాణ మండపంలో ఉదయం 8గంటలకు ఐదు అడుగుల శివలింగాన్ని తాత్కాలిక ప్రతిష్ఠించి ఆ శివలింగానికి వచ్చిన భక్తులందరి చేత గోత్రనామాలు చెప్పి సంప్రదాయబద్ధంగా భక్తులచే స్వయంగా అభిషేకం చేయిస్తామని తెలిపారు. అదే విధంగా పుట్ట మట్టితో చేసిన 365 మృత్తికా లింగాలకు మహా లింగార్చన ఋత్విక్కులచే జరుగుతుందని తెలిపారు. కుర్తాళ సిద్దేశ్వరీ పీఠ ఆస్థాన పండితులు శ్రీ మాచవోలు రమేష్ శర్మ నేతృత్వంలో 15 మంది రుత్వికులు పెద్ద శివలింగానికి 11 రకాల ద్రవ్యాలతో మహాభిషేకాన్ని అనంతరం పుష్పాభిషేకాన్ని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాన్యులు, నగర ప్రముఖులు పాల్గొని దేవదేవుని ఆశీస్సులు పొందుతారని తెలిపారు. తీర్థ ప్రసాదాలతో పాటు సంకల్ప క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్ర లడ్డు ప్రసాదాన్ని భక్తులకు వితరణ చేయనున్నట్లు తెలిపారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సౌజన్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఈశ్వరునికి స్వయంగా అభిషేకం చేసుకుని తీర్థ ప్రసాదాలతో పాటు శ్రీశైల క్షేత్ర లడ్డు ప్రసాదాన్ని స్వీకరించిన భవాని శంకరుల అనుగ్రహం పొందాల్సిందిగా ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో తానే మస్తాన్, అంచురు శ్రీనివాసులు నాయుడు, ఆకుల హనుమం తరావు, ఆమంచర్ల ప్రభాకర్, నవులూరు శ్రీకృష్ణ, సుభాన్ భాష, యలమందారెడ్డి, జీవీ రెడ్డి, శేషయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై తీవ్ర వ్యతిరేఖత

**–వెంకటాచలం లో కోటీ సంతకాల సేకరణ – భారీగా తరలి వచ్చిన అభిమానులు**



**వెంకటాచలం,అక్టోబరు 31, ప్రభాతవార్త:** మెడికల్ కళాశాలను ప్రైవేటీ కరణ పై అందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కూటమి ప్రభుత్వం మాత్రం పట్టించుకోకపోవడం దారుణం అని మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి,రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్‌తో కలిసి వెంకటాచలంలో కోటీ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కాకాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకి స్తున్నా, చంద్రబాబు ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా,ప్రైవేటీకరణ పై మొగ్గు చూపిస్తుం దన్నారు.కూటమి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచేందుకు,ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుక తీసుకునే ంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి పోరాటం చేసేందుకు సిద్ధమవుతుందన్నారు. ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా, రాష్ట్ర ప్రజల నుండి కోటి సంతకాలను సేకరించి, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్ గారికి వినతి పత్రం అందించడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతి నిధులు సేవకు కాదు, దోపిడీ చేసేందుకు పాల్పడుతుందని ప్రజలకు అర్థమైపోయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో రైతులకు అవసరమైన ఎరువులను, విత్తనాలను రైతుల ముంగిటకే చేర్చామ న్నారు. రాష్ట్రానికి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమ న్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మోహన్ నాయుడు,జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు ఎం.వెంకట శేషయ్య, ఎంపిపి కవిత,వెంకటాచలం సర్పంచ్ ఎం.రాజేశ్వరీ ఉప ఎంపీపీ కనుపూరు కోదండ రామిరెడ్డి, దాసరి భాస్కర్ గౌడ్ మండలంలోనే అన్ని పంచాయతీల సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ



**కావలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలంలోని మార్కొండేయ పురం పాఠశాల లను మండల విద్యాశాఖాధి కారి బండి. గోవిందయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. అసెస్మెంట్ బుక్స్, డైరీలు, వివిధ రకాల రికార్డు లను, పాఠశాల ఆవరణ లను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.యఫ్ ఎ2 పరీక్ష ల ఆన్లైన్, తదితర వివరాలను అడిగి తెల్సుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సలహాలు, సూచనలను అందించారు.పాఠశాలలో దాతల సహకారంతో విద్యార్థుల ప్రయోజనార్థం వేయిస్తున్న వివిధ రకాల బేసిక్స్ బోర్డులను పరిశీలించి అభినందించారు.వర్షాకాలంలో ఎట్టి పరిస్థితుల్లో శిథిలావస్థలో ఉన్న పాత బిల్డింగ్ లో బాలబాలికలను కూర్చోబెట్టవద్దని ఆదేశించారు. పాఠశాల లో ఇటీవల బిగించిన మంచినీటి బోరింగ్ ను పరిశీలించారు. ప్రహరీ నిర్మాణం కోసం సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. చెన్నక్రిష్ణయ్య, ఉపాధ్యాయులు టి. రామకృష్ణారెడ్డి లు యం.ఇ. ఒ దృష్టి కి తీసుకెళ్ళగా ఉన్నతాధికారులకు నివేదిస్తానని భరోసానిచ్చారు.యం.ఇ.ఒ వెంట సి.ఆర్.యం.టి జాన్ ఉన్నారు.

## మీకు అన్నగా, తమ్ముడిగా అండగా ఉంటా




**నెల్లూరు రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 30వ డివిజన్ శ్రామిక నగర్ ఎన్జీవో కాలనీలో ముస్లింల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో మొహమ్మద్ ప్రవక్త శాంతి సందేశ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని ముస్లిం సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు ఎప్పుడైనా ఎటువంటి సమస్య వచ్చినా భయపడకుండా నా దృష్టికి తీసుకురండి, నేను ఒక ఎమ్మెల్యేగా కాకుండా మీ కుటుంబ సభ్యుడిని, మీకు అన్నగా తమ్ముడిగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను అని హామీ ఇచ్చారు. రూరల్ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రతి ప్రాంతం ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించే దిశగా కృషి చేస్తున్నాం. మీ ప్రాంతంలో ఏ సమస్య ఉన్నా తెలియజేయండి, వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, యువత, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు భారీగా హాజరై ఎమ్మెలను ఆత్మీయంగా పలకరించారు. ప్రజల సమస్యలు నేరుగా వినడమే కాక, వెంటనే చర్యలు తీసుకునే ఎమ్మెల్యే తీరుకు స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## బృందావనం లో లోవోల్టేజ్ సమస్య పరిష్కారం



**బిట్రగుంట అక్టోబర్ 31 ప్రభాతవార్త:** బోగోలు టౌన్ ఫీడర్ పరిధిలో అరవ పాలెం నందు లో ఓల్టేజ్ ఉన్నందున ఈ విషయాన్ని బోగోలు మండల టీడీపీ నాయకులు కావలి శాసన సభ్యులు, దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే ఉన్నతా ధికారులకు ఆదేశాలు జారీ చేయగా నూతన 100 కెవిఏ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేసారని ట్రాన్సకో ఏఈ జడరాయ తెలిపారు. మంజూరు అయిన నూతన ట్రాన్స్ఫార్మర్ శుక్రవారం ఏర్పాటు చేసామని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతం లో వినియోగ దారులకు లో ఓల్టేజ్ సమస్యను పరిస్కరించామని చెప్పారు.

## తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణి



**మనుబోలు అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండలంలోని ఎల్ఎన్‌పురం నందు తుపాన్ కారణంగా నష్టపోయిన పేద గిరిజనులకు నిత్యావసర సరుకులను డిప్యూటి తహసిల్దారు ప్రదీప్ చేతులు మీదుగా శుక్రవారం నాడు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయిన పేద గిరిజనులకు ఆసరాగా నిత్యవసర సరుకులను పంపిణి చేయడం జరిగిందన్నారు. వారితో రేషన్ దుకాణం డీలర్ తదితరులున్నారు.

## పోలీస్ కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం




**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ కవాతు మైదానంలో పోలీస్ సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు ప్రముఖ వైద్య నిపుణులచే ఉచిత మెగా మెడికల్ క్యాంపును అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజాసేవకే అంకితమైన పోలీసులు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం బాగుంటుందని, మంచి ఆహారపు అలవాట్లు అలవరచుకోవాలని కోరారు. పోలీసులు నిత్యం విధి నిర్వహణలో 24 గంటలు డ్యూటీ చేయడం లో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయడం, నిర్లక్ష్యం చేయడం వంటివి చేస్తుంటారని, వారందరికీ ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా హెల్త్ చెకప్ చేపించుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని మనవి చేశారు. ఏమైనా సమస్యలు ఉంటే వాటిని ముందుగానే గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సరైన అవగాహన లేకపోవడంతో కొందరు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్, లివర్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, ట్రామాఆర్థోప్లాస్టిసర్జన్, ల్యాప్రోస్కోపిక్, ఎండోస్కోపిక్, గైనకాలజీ, పల్మనాలజీ, ఈఎన్‌టి, దయాబిటాలజిస్ట్, చిల్డ్రెన్ స్పెషలిస్ట్, కార్డియాలజీ, న్యూరో సర్జరీ, ఆర్థోపెడిక్స్, ఫిజీషియన్, డెంటల్ వంటి విభాగాలలో ప్రముఖ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహణ మరియు ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్యశిబిరంలో పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, కార్యదర్శి శేషయ్య, అసోయేషన్ సభ్యుల సహకారంతో నిర్వహించగా పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ అఖిలేష్, పి.మాధవ్ రావు, బి. రాజేంద్ర రెడ్డి, పి.సురేంద్ర కుమార్, యం.వెంకటతరుణ్, పి.సుధీర్, కె. భాస్కర్, బి. రాజేశేఖర్ రెడ్డి, యస్ శ్వేత, ప్రేమ దీప్, పి.వసుమతి, డి. అజయ్ కుమార్, తరుణ్, డి.సుస్మిత, లోకేశ్వరి, సంధ్య, అనిల్ కుమార్ తదితర వైద్యులతో పాటు ఏఆర్, హెచ్‌జి, డిటిసి డీఎస్పీలు, ఎస్‌బి, టౌన్, అన్ని విభాగాల సిఐలు, ఆర్ఐలు, పోలీస్ అసోయేషన్ అధ్యక్షులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. మెడికవర్ హాస్పిటల్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరంకు విచ్చేసిన ప్రతి డాక్టర్లకు, సిబ్బందికి అదనపు ఎస్పీ హార్దిక ధన్యవాదాలు తెలిపారు.

## కలువాయిలో రైతులకు యూరియా పంపిణి




**కలువాయి అక్టోబర్ 31 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కలువాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఏసిఎస్ చైర్మన్ జగదల్ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు యూరియా పంపిణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల వ్యవసా యాధికారిణి కళారాణి మాట్లాడుతు రైతులందరికి సొసైటీ కార్యాలయం వద్దగాని రైతు భరో కేంద్రం వద్ద యూరియా అందుబాటులో ఉందని అన్నారు.ప్రతి రైతు ఒక్క ఏకరాలకి మూడు బస్తాలు వంతున ఇవ్వడం జరుగుతుందని అన్నారు.యూరియా కార్డు కలిగిన వారికే యూరియా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మూడు యూరియా కట్టలకు మించి అధికంగా యూరియా వాడడం వల్ల కలిగే నష్టాలను ఏఒ వివరించారు. రైతులకు సకాలంలో యూరియా కొరత లేకుండా అందించే దిశగా చర్యలు చేపడతామని సొసైటీ అధ్యక్షులు జగదల్‌నాయుడు తెలిపారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి,గోనుగుంట వెంకటేశ్వర్లునాయుడు,అల్లంపాటి వేణుగోపాల్‌రెడ్డి, జనసేన మండలాధ్యక్షులు పెరమకొండ మనుహర్,సొసైటీ సభ్యులు గ్రంది సురేష్, కలువాయి నీటి సంఘం అధ్యక్షులు చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదుకు నవంబర్ 12వరకు గడువు



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ఈ పంట నమోదును పారదర్శకంగా చేపట్టామని అర్హులైన రైతులకు ఈ పంట నమోదు వర్తించేలా కృషి చేశామని జిల్లా వ్యవసాయాధికారి పి.సత్యవాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు మరో అవకాశం కల్పిస్తూ జిల్లాలో ఈ పంట నమోదు గడువును నవంబర్ 12 వరకు పొడిగించామని తెలిపారు. వ్యవసాయశాఖ కమీషనర్ వారి ఆదేశానుసారం నెల్లూరు జిల్లాలో ఆగష్టు 3వ శనివారం నుంచి ఈ పంట నమోదు ప్రక్రియను ప్రారంభించామని వెల్లడించారు. అదే విధంగా ఈ పంట అక్టోబర్ 31 వరకు కొనసాగించడం జరిగిందని వివరించారు. ఇప్పటి వరకు 1,64,615 ఎకరాల వ్యవసాయ పంటలు, 78,840 ఎకరాల ఉద్యాన పంటలు, 45, 633 ఎకరాల సామాజిక అటవీ పంటలను మొత్తంగా కలిపి 2,89,088 ఎకరాల విస్తీర్ణాన్ని ఈ పంట నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలి ఉన్న పంటల నమోదుకు ప్రయత్నాలు సాగిస్తున్నామని వెల్లడించారు. నవంబర్ 12వ తేదీ లోపు మిగిలిన పంటలకు ఈ పంట నమోదును పూర్తి చేస్తామని ఆ ప్రకటనలో తెలిపారు.

## మంత్రి కొలుసును కలిసిన నుడా చైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త –వైద్యం :** నెల్లూరు రాష్ట్ర హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వజయంతి



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య పాఠశాలలో సర్దార్ వల్లభాయి పటేల్ 150 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు సర్దార్ వల్లభాయికి ఉక్కుమనిషి అని పిలిచేవారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులందరు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ జాతి ఐక్యత కోసం నిలబడ్డారని అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ రోజు పటేల్ జయంతిని ఏకతా దినోత్సవంగా జరిపామని నిర్ణయించింది. పటేల్ నిరుపేద కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి బారిష్టర్గా జీవితాన్ని ప్రారంభి మహాత్మాగాంధీ ప్రేరణతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గోని జైలు శిక్షణ అనుభవించి మహాత్మాగాంధీ ప్రేరణతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గోని జైలు శిక్షణ అనుభవించి స్వాతంత్రాన్ని సాధించిన అగ్రేసులలో మొదటి వాడని తెలిపారు. అందుకే గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని నర్మదా నది బడ్డున స్టాచ్యు ఆఫ్ యూనిట్ ప్రపంచంలో అత్యంత ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఆయనలోని ధైర్యాన్ని సాహసాన్ని తీసుకొని జీవితంలో ఎదురయ్యే సమస్యలను తట్టుకొని గమ్యం చేరేంత వరకు నడాలని ఇదే వారికి మనమిచ్చే నివాళులు అని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేఖ,అనిత, గిరిజ, విజయలక్ష్మీ, మాధవి,. రాజేశ్వరీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## జడ్పీలో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 31, ప్రభాతవార్త** జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యులకు నలుగురికి ఆఫీస్ సబార్డినేట్లుగా జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ జెడ్పీ సీఈవో జె మోహన్ రావు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసినారు పై నియామక పత్రాలు సహకరించిన జడ్పీ చైర్మన్కి, సీఈఓకి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య వి. దేవ ప్రసన్న కుమార్ కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్వి రవికుమార్, ఎన్వి సుబ్రహ్మణ్యం, కె భీమ్ రెడ్డి, ఎస్ కే మా భాష తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథికి ఘన స్వాగతం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** ఒక రోజు పర్యటన నిమిత్తం నెల్లూరు మినర్వా గ్రాండ్కు చేరుకున్న రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి శుక్రవారం ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మంత్రికి పుష్పగుచ్చం అందించి, శాలువా కప్పి మంత్రిని సత్కరించారు.

## దివ్యాంగుల సమస్యలపై, జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 31 ప్రభాతవార్త** శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్లో, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లును వైసిపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర నాయకులు ఆవుల నాగేంద్ర, నగర దివ్యాంగుల అధ్యక్షులు సుభాన్ భాష మర్యాద పూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యలపై వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా పలు రకాల దివ్యాంగుల సమస్యలతో పాటు జిల్లాలో 21 రకాల వైకల్యాలు గల వ్యక్తులు పడుతున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ని కోరడం జరిగింది. అలాగే డిసెంబర్ 3 వ తేదీన నిర్వహించబోయే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున ప్రత్యేకమైన ఏర్పాట్లతో దివ్యాంగులకు అన్ని రకములైన ఉపకరణాలను మంజూరు చేయాలని, ప్రత్యేక ప్రతిభ కనబరిచిన దివ్యాంగులను గుర్తించి వారికి గౌరవ పురస్కారాలు అందించాలని, అలాగే జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో డిసెంబర్ 3 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను మండల అధికారులు, మండల దివ్యాంగ నాయకుల సమక్షంలో అంగరంగ వైభోగంగా జరపాలని, దివ్యాంగుల హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికారంలో భాగస్వామ్యం దిశగా అడుగులు వేసేందుకు ఆ వేదిక ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరడమైనది ఈ కార్యక్రమంలో వైసార్సీపీ దివ్యాంగుల రాష్ట్ర నాయకులు ఆవుల నాగేంద్ర నగర దివ్యాంగుల అధ్యక్షులు షైక్ సుభాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరులో రన్ ఫర్ యూనిటీ నిర్వహణ



**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 31, ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు, ప్రథమ ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ గజయంతి (నేషనల్ యూనిటీ డే) వేడుకలను పురస్కరించుకొని నెల్లూరులో శుక్రవారం ఉదయం రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. యస్పి అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు స్థానిక కరెంట్ ఆఫీస్ సెంటర్లోని పటేల్ విగ్రహానికి అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంతకు ముందు పోలీసు పెరేడ్ గ్రౌండ్ నుండి 400 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో యూనిటీ రన్ నిర్వహించారు. పోలీసు అధికారులు, సిబ్బంది, యువతతో దేశ అంతర్గత భద్రతకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రతను అంకితభావంతో కాపాడిన ఉక్కుమనిషి సంకల్పాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, మహాత్ముల ఆశయాల వల్ల నేడు మనం స్వేచ్ఛగా, ఐక్యంగా జీవిస్తున్నామని అన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాలు భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదాన్ని చాటుతూ, స్వాతంత్రం వచ్చేనాటికి రాజరిక పాలనలో ఉన్న 565 సంస్థానాలను, స్వాతంత్రం పొందిన తరువాత కేవలం ఒక్క సంవత్సరం కాలంలోనే భారతదేశంలో తన ధైర్య సాహసాలతో అన్ని సంస్థానాలను విలీనం చేసి, భారతదేశ సమైక్యతకు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి, దేశ ప్రథమ హోమ్ మినిస్టర్ పటేల్ అని కొనియాడారు. దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలు కీలక పాత్ర పోషించి, ఎనలేని సేవలందించి చరిత్ర పుటల్లో అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు. దేశవాసులందరం 31, అక్టోబర్న రాష్ట్రీయ ఏక్తా దివస్గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిసి మహిళా స్టేషన్, ఏఆర్, హోం గార్డు డీఎస్పీలు, అందరు సిఐలు, ఆర్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని సేవలో మెట్టుకూరు ధనుంజయ రెడ్డి



**పెంచలకోన(రాపూరు), అక్టోబరు31ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహా స్వామి వారిని శుక్రవారం నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి దర్శించుకున్నారు. కోనకు వచ్చిన ఆయన శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని, శ్రీ అధిలక్ష్మీ అమ్మవారిని, శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. కోనకు వచ్చిన మొట్టుకూరు ధనుంజయ రెడ్డికి ఆలయ అర్చక స్వాములు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు పలికి, స్వామి వారి తీర్ధ ప్రసాదాలను ఆందజేశారు. ఈయన వెంట దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, రాపూరు మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెన్ను అశోక్ రెడ్డి, రాపూరు సొసైటీ మాజీ ఛైర్మన్ చెన్ను బాస్కర రెడ్డి, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, సొసైటీ మాజీ ఉపాధ్యాక్షుడు బండి శ్రీనివాసుల రెడ్డి తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి క్విజ్ కాంఫిటేషన్‌కు కండలేరు గురుకులం విద్యార్థిని



**కండలేరుడ్యాం (రాపూరు), అక్టోబరు31 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు గురుకుల పాఠశాల విద్యార్థిని పి. మేఘన శుక్రవారం వెంకటగిరిలో జరిగిన నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్స్‌పాల్ భారతి తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలలో ఈ విద్యార్థిని విజయం సాధించి నియోజకవర్గ స్థాయికి ఎంపికై నియోజకవర్గ స్థాయిలో కూడా విజయం సాధించిందన్నారు. వీరికి నవంబర్ నెలలో రాష్ట్ర స్థాయిలో 24, 25 తేదిలలో శిక్షణ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్టంలోని 175 నియోజకవర్గాల నుండి నియోజకవర్గానికి ఒక్కరు చొప్పున మొత్తం 175 మంది విద్యార్థులచే రాష్ట్ర శాసన సభలో మాక్ అసెంబ్లీను నవంబర్ 26వ తేది నిర్వహిస్తారని ఆమె తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గం నుండి మాక్ అసెంబ్లీకి తమ పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మాక్ అసెంబ్లీకి ఎంపికైన మెఘనను ఆమె అభినందించారు.

## పినాకిని పార్క్ రోడ్డు ఆక్రమణలను పూర్తిస్తాయిలో తొలగింపు



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక రంగనాయకులపేట పినాకిని పార్క్ ను శుక్రవారం సందర్శించారు. పార్క్ కు పోయే మార్గంలో ఉన్న ఆక్రమణలను పూర్తిస్తాయిలో తొలగించి అభివృద్ధి పనులను చేపట్టాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించిన కమిషనర్, పనులను వేగవంతంగా పూర్తి చేసి పార్కును త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు.

# సౌమ్యుడు, నిరాడంబరుడు వెంకటేశ్వర్లురాజు





**కావలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** సౌమ్యుడు, నిరాడంబరుడు సంగరాజు. వెంకటేశ్వర్లురాజు అని కావలి వాణిజ్య పన్నుల సహాయ కమిషనర్ పి.ఎస్.ఎస్ వరప్రసాదరావు తెలియజేశారు. కావలి సహాయ కమిషనర్ (రాష్ట్ర పన్నులు) వారి కార్యాలయం నందు గూడ్స్ మరియు సర్వీసెస్ టాక్స్ అధికారిగా సంగరాజు వెంకటేశ్వర్లు రాజు పనిచేసి పదవి విరమణ చేయుచున్న సందర్భంగా శుక్రవారం కావలి వాణిజ్య పన్నుల సహాయ కమిషనర్ కార్యాలయం నందు కావలి వాణిజ్య పనుల సహాయ కమిషనర్ వరప్రసాదరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పదవి విరమణ కార్యక్రమంలో వెంకటేశ్వర రాజుని ఆయన సతీమణి సరోజినిలకు సన్మాన పత్రాన్ని అందజేసి దుశ్శాలవాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయక కమిషనర్ వరప్రసాదరావు మాట్లాడారు వెంకటేశ్వర్లు రాజు గత 32 సంవత్సరాలుగా ఎంతో ఓర్పు సహనంతో ఉన్నతాధికారులు, సహ ఉద్యోగుల మన్ననలు పొంది నిబద్ధతతో పనిచేయడం జరిగిందని తెలియజేశారు. ఆయన డిపార్టెంట్లో చేసిన సేవలు మరువలేని మని తెలియజేశారు. అవసరమైనప్పుడు ఆయన సలహాలు సూచనలు తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. సమస్య వచ్చినప్పుడు సమస్యను సునాయాసంగా పరిష్కరించే వారిని తెలియజేశారు ఆయన ఆయన మంచితనమే ఆయన కుటుంబాన్ని ఒక ఉన్నత స్థాయిలో నిలబెట్టిందని తెలియజేశారు. ఆయన రానున్న రోజుల్లో ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవనం సాగించాలని భగవంతుడిని కోరుకోవడం జరిగిందని తెలియజేశారు. అనంతరం వెంకటేశ్వరరాజు మాట్లాడారు అందరి సహాయ సహకారాలు మరువలేనివని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీసిటీ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింగరావు, సెక్రటరీ, డిసిటిఓ సుజాత భాయ్, రాష్ట్ర కార్యదర్శి యానాది, డిసిటిఓ జ్యోతి, ఏసిటీవో రాజు మరియు వాణిజ్య పనుల కార్యాలయ సిబ్బంది, వెంకటేశ్వర్ల రాజు మిత్రులు శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## మంత్రి పార్థసారధిని కలిసిన కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర నివాసంలో నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని శుక్రవారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మర్యాదపూర్వకం గా కలిశారు. కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్‌చార్జి చాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, టీడీపీ నాయకులు గూటూరు శ్రీధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీలో రైతులకు యూరియా పంపిణీ



**సైదాపురం, అక్టోబర్ 31, ప్రభాతవార్త** సైదాపురంలోని సొసైటీ కార్యాలయం నందు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి, సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు అర్హులైన రైతులకు శుక్రవారం యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి మాట్లాడుతూ సైదాపురం మండలంలో సొసైటీ, రైతు సేవ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే చొరువతో 180 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. యూరియా కొరత ఒక అపోహ మాత్రమేనని, ఎక్కడ కొరత లేదని అన్నారు. యూరియా కావాల్సిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్రం పరిధిలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు తీసుకెళ్తే ఒక కార్డు జారీ చేయడం జరుగుతుందని, ఆ కార్డు ద్వారా వరి వేసే రైతులకు ఒక ఎకరానికి ఒక బస్తా చొప్పున మూడు విడతలుగా మూడు బస్తాలు ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. అలాగే నిమ్మ సాగు చేసే రైతులకు ఎకరాకు ఒక బస్తా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. యూరియా సొసైటీ, ఆర్ఎస్‌కే ద్వారా వ్యవసాయ సహాయకులు రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ బి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, కేపీ రాజు, రాఘవరెడ్డి, శ్రీనివాసులునాయుడు, వరిగొండ్ల సురేంద్ర, విజిల్‌రెడ్డి, మునెయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాటకీయ పరిణామాల మధ్య ఎంపీపీ ఇనగనూరిపై అవిశ్వాసం





**వింజమూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** వింజ మూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్ర వారం జరిగిన ఎంపీపీ అవిశ్వాస తీర్మానం నాటకీయ పరిణామాల నడుమ కావలి ఆర్డీవో వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. వింజమూరు మండలంలో మొత్తం 12 మంది ఎంపీటీసీలు ఉండగా 11 మంది సమావేశంలో పాల్గొ న్నారు. వారిలో 8 మంది అవిశ్వాసం వైపు మొగ్గు చూపి ఓటు వేశారు. టీడీపీ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి ఎనిమిది మంది ఎంపీటీసీలతో క్యాంపు నిర్వహించారు. శుక్రవారం వస్తున్న ఎంపీటీసీలను సమావేశానికి వెళ్లకుండా కావలి వింజమూరు రోడ్డులో ఎంపీపీ వర్గం కాపు కాసింది. విషయం తెలుసుకున్న క్యాంపులోని ఎంపీటీసీలు కలిగిరి సీఐ వెంకటనారాయణ వాహనంలో దారి మళ్లించి వింజమూరు పట్టణంలో నుండి బంగ్లా సెంటర్ మీదుగా ప్రజా పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయానికి చేరుకున్న ఎంపీపీ మోహన్‌రెడ్డి ఆగ్రహంతో ఊగిపోయారు. తనపై కుట్ర చేస్తున్నారని, నా పరువు తీయాలని చూస్తున్నారని ఆవేశంతో రగిలిపోయారు. ఇరుపక్షాలు తెలుగుదేశం నాయకులమే కాబట్టి కూర్చొని మాట్లాడుకుంటే సరిపోతుందని, తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఈ పరిణామాలతో సమావేశ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కొద్దిసేపు అరుపులు కేకలు మధ్య అవిశ్వాసం ఆమోదం పొందింది. దీంతో సుమారు 15 రోజుల నుండి ఎదురుచూస్తున్న ఉత్కంఠకు తెరపడింది. వండిపెంట సుబ్బారెడ్డి తమ వర్గంతో విజయం సాధించారు. అనంతరం ఆర్డీవో వంశీకృష్ణ మాట్లాడుతూ అవిశ్వాసం నెగ్గిందని, తదుపరి నివేదిక కలెక్టర్‌కి పంపడం జరుగుతుందన్నారు. ఆయన ఆమోదం తెలిపిన వెంటనే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. వింజమూరు ఎంపీపీ అవిశ్వాస తీర్మానం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఇంత వరకు ఈ మండలంలో ఇటువంటి పరిణామాలు చోటు చేసుకోలేదని, మూడు నెలల పదవి కోసం సుమారు కోటి రూపాయలు వరకు ఖర్చు చేసినట్లు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, తహసీల్దార్ హమీద్, ఆర్ఐ సిరాజ్, కలిగిరి సీఐ వెంకట నారాయణ, ఉదయగిరి సీఐ వెంకట్రావు, ఆత్మకూరు సీఐ గంగాధర్, వింజమూరు ఎస్సై వీర ప్రతాప్, మూడు సర్కిల్ పరిధిలోని 11 మంది ఎస్సైలు, 70 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబరు 31, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 76237 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 70.927 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 77650, కండలేరు వరద కాలువకు 560 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.613 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎంపీ, ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపార వేత సిద్దు సుబ్బారెడ్డి కుమార్తె నిశ్చితార్థ వేడుకకు హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నెల్లూరు అన్నమయ్య సర్కిల్ వద్ద గల పివిఆర్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపార వేత సిద్దు సుబ్బారెడ్డి కుమార్తె సిద్దు సుష్మ రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ మనవడు మాజీ స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి ఏకైక పుత్రుడు కొండూరు ప్రతుల్య రెడ్డి వివాహ నిశ్చితార్థ వేడుకక అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కొవ్వూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కాళహస్తి మాజీ శాసనసభ్యులు బి.మధుసూదన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు కోదుమూరు శ్రీనివాసులు మాజీ మేయర్ భాను శ్రీ మాజీ మున్సిపల్ చైర్మన్ అనురాధ విజయ డైరీ చైర్మన్ రంగన్న సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి హస్తకళల డైరెక్టర్ పొట్టం శ్రీనివాసరెడ్డి ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మామిడాల మధు ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోలినేనిగిరి నాయుడు నెల్లూరు నగర పాలక సంస్థ పలువురు కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరైనూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కావలి పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే



**కావలి, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని ఉదయగిరి రోడ్డు జనతా పేట, జెబి కళాశాల గేటు ఎదురుగా మునగ రఘు, రాము లు, అన్వేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ బేకరీని శుక్రవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం కావలి పట్టణానికి చెందిన కూరపాటి శ్రీధర్ రెడ్డి, భవాని దంపతుల కుమార్తె వేద భావన వివాహ వేడుకలు జమ్మలపాలెం కెవిఆర్ కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు మాజీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, కావలి 26వ వార్డ్ టిడిపి ఇంచార్జ్ గంగినేని వెంకటేశ్వర్లునాయుడు, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి రహిత భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి



**కోవూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలో వెలసి ఉన్న గీతాంజలి కళాశాలలో శుక్రవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు విజిలెన్స్ అవేర్‌నెస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ షేక్ సుభాని మాటాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి వారోత్సవాలను క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరిగే దేశాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా అవినీతి రహిత భారత దేశం నిర్మాణం పట్ల కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. విజిలెన్స్ తహసీల్దార్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విజిలెన్స్ అవేర్‌నెస్ అంటే కేవలం అవినీతి నివారణ కాదని, నమ్మకాన్ని నిర్మించడం, న్యాయాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని బలపరచడమే అన్నారు. అవినీతి రహిత బలమైన భారతదేశ నిర్మాణంలో యువత భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అందరూ కలిసి బాధ్యతాయుతంగా నిబద్ధతతో ఉండాలని ప్రమాణం చేయాలన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్, కళాశాల డీన్ కిషోర్, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## విద్యార్థుల ప్రతిభకు అద్దం

**- నారాయణ సీబీఎస్ఈ స్కూల్‌లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్**



**తోటపల్లి గూడూరు అక్టోబర్ 31 ప్రభాతవార్త** :మండలంలో ఉన్న నారాయణ సీబీఎస్ఈ స్కూల్‌లో విద్యార్థుల ఆధ్వర్యంలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమక్షంలో తమ అభ్యాస పంథా, సాధించిన విజయాలు, భవిష్యత్తు లక్ష్యాలను స్వయంగా వివరించారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే అద్భుత వేదికగా ఈ కాన్ఫరెన్స్ నిలిచింది. క్లస్టర్ ప్రిన్సిపాల్ క్రాంతి మాట్లాడుతూ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులురెడ్డి, కోఆర్డినేటర్ పావని, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అతిక్రమించి కట్టిన అదనపు నిర్మాణం తొలగింపు





**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని గుప్తా పార్కు ప్రాంతం సవరాల వీధిలో పట్టణ ప్రణాళిక విభాగం నిబంధనలను అతిక్రమించి అదనంగా ఒక అంతస్తు నిర్మాణం ప్లానుకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన భవనంలోని అనధికార నిర్మాణాలను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు శుక్రవారం టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గౌరవ హైకోర్టు తీర్పు మేరకు భవనంలోని అనధికార నిర్మాణాల తొలగింపుకు పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో చర్యలను చేపట్టామని కమిషనర్ తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు లేకుండా ఎలాంటి అనధికార నిర్మాణాలు, అనుమతులు అతిక్రమించి కట్టడాలు చేపట్టరాదని, తప్పనిసరిగా వాటిని తొలగించి వేస్తామని కమిషనర్ సందర్భంగా తెలియజేశారు.